ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 02.08.2024 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అధ్యక్షతన రెండురోజుల గవర్నర్ల సదస్సు రాష్ట్రపతి భవన్ లో ఈరోజు ప్రారంభమైంది..
2. పారిస్ ఒలింపిక్స్ లో ఈరోజు షూటింగ్, ఆర్చరీ, బ్యాడ్మింటన్, జూడో, హాకీ, అథ్లెటిక్స్ లో భారత క్రీడాకారులు పోటీ పడనున్నారు.
3. కేరళ వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడిన సంఘటనలో మరణించిన వారి సంఖ్య 300 దాటింది. అన్వేషణ కొనసాగుతున్నది.
4. ఉత్తరాఖండ్ లో పర్వతారోహణ మార్గంలో కొండచరియలు విరిగిపడటంతో కేదార్ నాథ్ యాత్రను తాత్కాలికంగా నిలిపివేశారు.

**DAY PREZ- GOVERNORS CONFERENCE :** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అధ్యక్షతన రెండురోజుల గవర్నర్ల సదస్సు రాష్ట్రపతి భవన్ లో జరగుతున్నది. ద్రౌపది ముర్ము రాష్ట్రపతిని పదవిని అధిష్టించిన తర్వాత గవర్నర్ల సదస్సు మొదటిసారిగా ఏర్పాటైంది. అన్ని రాష్ట్రాల గవర్నర్లు పాల్గొంటున్నారు. ఉపరాష్ట్రపతి జగధీప్ ధన్ ఖడ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్రమంత్రులు అమిత్ షా, ధర్మేంద్ర ప్రదాన్, శివ్ రాజ్ సింగ్ చౌహాన్, ఆశ్విని వైష్ణవ్, డాక్టర్ మన్సూక్ మాండవియా కూడా ఈ సదస్సులో పాల్గొంటున్నారు. నీతి ఆయోగ్ ఉపాధ్యక్షులు, ముఖ్యకార్యనిర్వహణ అధికారి, ప్రధానమంత్రి కార్యాలయం, సీనియర్ అధికారులు, హోంశాఖ, కేబినెట్, సెక్రటేరియట్ అధికారులు కూడా హాజరవుతున్నారు. 3 నేర చట్టాలు, ఉన్నత విద్య రంగంలో సంస్కరణలు, విశ్వవిద్యాలయాల గుర్తింపు, గిరిజన ప్రాంతాలు, ఆకాంక్షిత జిల్లాలు, సరిహద్దు ప్రాంతాల అభివృద్ధి, మై భారత్, ఏక్ భారత్, శ్రేష్ఠ్ భారత్, ఏక్ వృక్ష, మాకే నామ్, ప్రకృతి వ్యవసాయ, తదితర అంశాలు గవర్నర్ల సదస్సులో చర్చకు రానున్నాయి. రాష్ట్రాల నుంచి కేంద్ర శాఖలతో సమన్వయం, గవర్నర్ల పాత్ర గురించి కూడా చర్చించనున్నారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి ఎదుట వివిధ అంశాలపై సమీక్షాత్మక వివరణ ఇవ్వనున్నారు. **(NSD)**

**OLYMPICS - DAY 7 SCHEDULE :** పారిస్ ఒలింపిక్స్ లో ఈరోజు పలు ఈవెంట్లలో భారత క్రీడాకారులు పోటీ పడనున్నారు. షూటింగ్, ఆర్చరీ, బ్యాడ్మింటన్, జూడో, హాకీ, అథ్లెటిక్స్ లో మనవారు పాల్గొంటారు. లక్ష్యసేన్, పురుషుల సింగిల్స్ బ్యాడ్మింటన్ లో సెమీఫైనల్ లో ఈ సాయంత్రం ఆరున్నరకు పోటీ పడనున్నారు. సేన్ ఒక్కడే బ్యాడ్మింటన్ లో ఒలింపిక్స్ లో మిగిలారు. మరోవైపు రెండు సార్లు కాంస్య పతకం సాధించిన మనుభాకర్ మహిళల 25 మీటర్ల షూటింగ్ ఈవెంట్ లో మరికొద్దిసేపట్లో క్వాలిఫికేషన్ రౌండ్ లో పోటీ పడనున్నారు. పురుషుల హాకీలో ఇప్పటికే క్వార్టర్ ఫైనల్స్ అర్హత పొందిన భారత జట్టు ఈ సాయంత్రం 4 గంటల 45 నిమిషాలకు జరిగే మ్యాచ్ లో ఆస్ట్రేలియాతో తలపడుతుంది. **(NSD)**

**EC – JHARKHAND :** త్వరలో జార్ఖండ్ లో శాసనసభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆ రాష్ట్రంలో పనిచేస్తున్న స్థానిక అధికారులను, మూడేళ్లకు మించి ఒకేచోట పనిచేస్తున్న వారిని బదిలీ చేయాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. జార్ఖండ్ సొంత రాష్ట్రంగా ఉన్నవారికి ఎన్నికల నిర్వహణతో ప్రత్యేక్ష సంబంధం చూడాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరింది. ఈ నెల 20వ తేదీలోపు తమకు నివేదిక అందజేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాసింది. **(NSD)**

**KERALA-WAYANAD :** కేరళలో వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడిన ప్రాంతాలకు రక్షణ సిబ్బంది పరికరాలు తరలించేందుకు మార్గం సుగమం అయింది. చూరల్ మల నదిపై 190 అడుగుల పొడవైన బేలీ వంతెన ప్రారంభం కావడంతో సహాయ చర్యలు ముమ్మరం అయ్యాయి. ఈ విపత్తులో మరణించినవారి సంఖ్య 300 దాటింది. గాయపడిన 180 వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మరో 107గురి ఆచూకీ తెలియజేడం లేదు. వయనాడ్ జిల్లాలో 70 సహాయ శిబిరాలను ఏర్పాటు చేసి సుమారు 7 వేల మంది ఆశ్రయం కల్పిస్తున్నారు. ఈ ఉదయం కూడా కొండచరియలు కూలిపడిన ప్రాంతంలో భారీ వర్షం కురవడంతో గాలింపు చర్యలకు అంతరాయం కలిగింది. ఆ ప్రాంతాన్ని ఆరు జోన్లుగా విభజించారు. శిథిలాల నుంచి మృతదేహాలను వెలికితీయడంలో 40 బృందాలు పనిచేస్తున్నాయని కొచ్చి నుంచి ఆకాశవాణి విలేకరి తెలియజేశారు. **(NSD)**

**BIDEN KERALA CONDOLENCES :** వయనాడ్ జిల్లాలో సంభవించిన విపత్తు పట్ల అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కొండచరియలు కూలిపడటంతో బాధితులైన వారికి బైడెన్, ఆయన సతీమణి సానుభూతి తెలిపారు. **(NSD)**

**TN-ACCIDENT :** తమిళనాడులో సత్తూర్-కోవిల్ పట్టి జాతీయ రహదారిపై ఈ తెల్లవారుజామున ప్రమాదంలో ముగ్గురు మరణించారు. శంకరన్ కోవిల్ నుంచి ఇరుకన్ కుడి ఆలయ సందర్శనకు 50 మందితో వెళ్తున్న వాహనం తిరునల్ వేలి నుంచి మధురై వెళ్తున్న లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ముగ్గురు అక్కడికక్కడే మరణించారు. లారీ డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నారు విచారణ జరుపుతున్నారు పోలీసులు. **(NSD)**

**NIGERIA-EXPLOSION :** నైజీరియాలో ఈశాన్య రాష్ట్రమైన బోర్నోలో గత బుధవారం సంభవించిన తీవ్ర పేలుడు ప్రమాదంలో 16 మంది మరణించారు. మరో 20 మంది గాయపడ్డారు. స్థానిక నైట్ మార్కెట్ లో జరిగిన ఈ పేలుడు బోకోహరం, ఉగ్రవాద వర్గం పని అయ్యుంటుందని భావిస్తున్నారు. బోర్నోలోని కొండవూగాలో కావూరి పట్టణంలో ఈ ఘటన జరిగింది. మరిన్ని పేలుళ్లు జరగకుండా పోలీసులు తక్షణ చర్యలు చేపట్టారు. ఈ ప్రాంతంలో గాలింపులు కూడా జరుపుతున్నారు. 24 గంటల కర్ఫ్యూ విధించారు. **(NSD)**

**REV. KEDARNATH YATRA SUSPENDED :** ఉత్తరాఖండ్ లో పర్వతారోహణ మార్గంలో కొండచరియలు విరిగిపడటంతో కేదార్ నాథ్ యాత్రను తాత్కాలికంగా నిలిపివేశారు. యాత్ర మార్గంలో చిక్కుకుపోయిన సుమారు 2 వేల మందిని SDRF, NDRF, DDRF, పోలీస్, ఇతర జిల్లా యంత్రాంగం సమన్వయ చర్యలతో సురక్షిత ప్రదేశానికి తీసుకొచ్చారు. భీంబలి, రాంబాడ, నించోలిల నుంచి 425 మందిని గగనతలం ద్వారా తరలించారు. మరో 11 వందల మందిని సోన్ ప్రయాగ, భీంబలిల మధ్య చిక్కుకున్న వారిని సురక్షితంగా చేర్చారు. ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీ ఆ ప్రాంతంలో ఏరియల్ సర్వే నిర్వహించారు. వివిధ చోట్ల ఏర్పాటు చేసిన సహాయ, రక్షణ శిబిరాల్లో ఏర్పాట్లను ముఖ్యమంత్రి స్వయంగా పరిశీలించారు. బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి రహదారులు, వంతెనలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. విద్యుత్, నీటి సరఫరా నిలిచిపోయింది. **(NSD)**

**PM-UTTARAKHAND-DISASTER :** ఉత్తరాఖండ్ లో భారీ వర్షాలు, తద్వారా చోటు చేసుకుంటున్న విపత్కార పరిస్థితుల గురించి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ప్రధానమంత్రి కార్యాలయానికి సంస్థ సమాచారం చేరుతున్నది. రక్షణ చర్యల కోసం చినుక్, MI-17 హెలికాప్టర్లను, 3 ATF ట్యాంకర్లను భారత వైమానిక దళం రంగంలోకి దింపింది. ముఖ్యమంత్రి అభ్యర్థనపై పూర్తి సహకారం అందించనున్నట్లు ప్రధానమంత్రి కార్యాలయం హామీ ఇచ్చింది. **(NSD)**

**US ISRAEL TALKS :** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమెన్ నెతన్యాహుతో గతరాత్రి ఫోన్ ద్వారా చర్చలు జరిపారు. ఇజ్రాయెల్ పై దాడులు జరుపుతామని ఇరాన్ చేసిన హెచ్చరికల నేపథ్యంలో దాడులను తిప్పికొట్టేందుకు కొత్తగా అమెరికన్ సైన్యాల మోహరింపు విషయంపై చర్చించారు. హమాస్, హేజిబుల్లా, హౌతి మొదలైన ఉగ్రమూకలు సహ్ ఇరాన్ వైపు నుంచి దాడులను ఎదుర్కొడ్డి ఇజ్రాయెల్ కు భద్రత కల్పించే విషయంలో కృతనిశ్చయంతో ఉన్నట్లు బైడెన్ చర్చల అనంతరం పునరుద్ఘాటించారు. ఇజ్రాయెల్ కు రక్షణగా నిల్వడంతో పాటు ఆ ప్రాంతంలో ఉద్రిక్తత నివారణకు జరుగుతున్న కృషిని గురించి కూడా అమెరికా అధ్యక్షుడు ప్రస్తావించారు. ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ కూడా ఈ చర్చలో పాల్గొన్నారు. కాగా బుధువారం రోజ హమాస్ నాయకుడు ఇస్మాయిల్ హనియేను టెహ్రాన్ లో హతమర్చిన దరిమిలా ఇరాన్ వైపు నుంచి దాడులను ఎదుర్కొనేందుకు ఇజ్రాయెల్ సైన్యం సర్వసన్నద్ధంగా ఉంది. **(NSD)**

**SWAPNIL KUSALE-PROMOTION :** పారిస్ ఒలింపిక్స్ లో కాంస్య పతకం సాధించిన స్వప్నిల్ కుసాలేకు బహుమతిగా సెంట్రల్ రైల్వే పదోన్నతి కల్పించింది. ఇప్పటివరకు గ్రూప్-సీలో ఉన్న కుసాలేకు నిన్ననే సీనియారిటీకి అతితంగా గ్రూప్-బీలోని గెజిటెడ్ హోదాకు పదోన్నతి కల్పిస్తూ సెంట్రల్ రైల్వే జనరల్ మేనెజర్ ఆమోదం తెలిపారు. పూణె డివిజన్ లో కుసాలే టికెట్ తనిఖీ అధికారిగా పనిచేస్తున్నారు. **(NSD)**

**CRICKET :** క్రికెట్ లో భారత్- శ్రీలంక జట్ల మధ్య మూడు ఒకరోజు అంతర్జాతీయ పోటీలలో మొదటి మ్యాచ్ ఈరోజు కొలంబోలో జరగనుంది. ఆర్ ప్రేమదాస్ స్టేడియంలో ఈ మధ్యాహ్నం రెండున్నరకు పోటీ ప్రారంభమవుతుంది. భారత్ తరఫున రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి ఉన్నారు. ఇటీవల జరిగిన టీ20 సిరీస్ లో శ్రీలంకపై 3-0 తేడాతో గెలుపొందిన భారత్ ఈసారి కూడా సిరీస్ ను కైవసం చేసుకోవాలని పట్టుదలతో ఉంది. **(NSD)**

**BIHAR CBI CHARGESHEET :** నీట్-యూజీ ప్రవేశ పరీక్ష పేపర్ లీక్ కేసులో బీహార్‌లో 13 మంది నిందితులపై సీబీఐ తొలి ఛార్జిషీట్ దాఖలు చేసింది. పేపర్ లీక్ సూత్రధారి మనీష్ ప్రకాష్ , సికిందర్ యద్వెందులతో పాటు మరో 11 మందిపై వివిధ సెక్షన్లు కింద కేసులు నమోదు చేసినట్లు సీబీఐ తెలిపింది. **(NSD)**

**DAY PREZ- GOVERNORS CONFERENCE :** The two-day Conference of Governors began at Rashtrapati Bhavan today. President Droupadi Murmu is presiding over the conference. This is the first Conference of Governors being presided over by President Droupadi Murmu. Governors of all

States are attending the Conference. Vice President Jagdeep Dhankhar, Prime Minister Narendra Modi and several Union Ministers including Amit Shah, Dharmendra Pradhan, Shivraj Singh Chouhan, Ashwini Vaishnaw and Dr Mansukh Mandaviya will also attend the conference. The Vice Chairman and CEO of NITI Aayog and other senior officials from the PMO, and Cabinet Secretariat in the Home Affairs Ministry will also participate. The agenda of the Conference includes the implementation of three criminal laws, reforms in higher education and accreditation of universities, and the development of focus areas development like tribal areas, aspirational districts and blocks and border areas, role of Governors in campaigns like MYBharat, Ek Bharat Shreshtha Bharat and Ek Vriksha Maa ke Naam and natural farming. Enhancing public connect and role of Governors in better coordination between various central agencies in the state is also part of agenda. Governors will deliberate these agenda items in various breakaway groups. In the concluding session, these groups will make presentation before the President, Vice President, Prime Minister and other participants.

**OLYMPICS - DAY 7 SCHEDULE :** From shooting, archery and badminton to judo, hockey and athletics, the day 7 promises to be action-packed for Indian contingent at Paris Olympics, 2024.India's star shuttler Lakshya Sen will eye for semi-finals spot as he will be facing 12 seeded Chinese Taipei Chou Tien Chen in the quarter-finals of Men's Singles Badminton today at 06:30 PM IST. Sen is currently the only surviving Indian badminton player at the Olympics. On the other hand, two-time Bronze medalist at this Olympics, Manu Bhaker, will begin her campaign in the women’s 25m pistol shooting event qualification round at 12:30 PM. In Men's Hockey, the Team India, who have already qualified for the quarterfinals, will take on Australia in pool match at the Yves-du-Manoir Stadium this evening at 04:45 PM. In Judo, India's Tulika Maan will take on Cuba’s Idalys Ortiz in the women’s +78 kilograms round of 32 match at 2:12 PM. All matches in the women’s +78 kilograms category, including the final, will be held today. In Archery Mixed Team event, Indian duo of Dhiraj Bommadevara and Ankita Bhakat will be in action against Indonesia’s Diananda Choirunisa and Arif Pangestu in the round of 16 at 01:00 PM. In Athletics, Parul Chaudhary will take on stacked fields in the women's 5000 meters qualification rounds at 09:40 PM while Tajinderpal Singh Toor will be competing in men’s shot put qualifying round at 11:40 PM. Indian golfers Gaganjeet Bhullar and Shubhankar Sharma and sailors Nethra Kumanan and Vishnu Saravanan will also be in action in their respective competitions.

**EC – JHARKHAND :** Ahead of the 2024 assembly elections, the Election Commission has instructed Jharkhand government to transfer out officers posted in their home states as well as those who have served in a particular place for three years. No officer connected directly with the elections will be allowed to continue in the present district of posting if she or he is posted in her or his home district. In a letter addressed to Chief Secretary, the Election Commission said the state government has to submit its report in this regard by 20th of August. The state government has also to ensure that officials with political leanings do not interfere with the electoral process and do not disturb the level-playing field.

**KERALA-WAYANAD :** In Kerala, with the launch of the 190 ft long Bailey bridge across the rivulet at Chooralmala last evening, more men and machinery are being moved to the landslide hit areas of Wayanad district this morning. The death toll in the calamity has risen to 281. over 180 people injured in the landslide are undergoing treatment in various hospitals. 107 persons are still missing. Over 7000 persons have been shifted to 70 relief camps in the district. More from out Kochi " The landslide hit area is experiencing heavy rain this morning, which has caused some delay in launch of the search operations. The affected area has been divided into six zones, where 40 teams will be engaged to look out for more bodies among the debris. The first zone comprises Attamala and

Aranmala areas, while the second zone is Mundakkai, and the third zone, Punchirimattom. Search operations will also take place at Vellarmala Village Road, which has been designated as the fourth zone. The fifth zone is the Vellarmala Government HIgher Secondary School area and the sixth, the downstream areas of the small river. Besides the armed forces and the NDRF and other agencies, each team will have three local people and a forest official. Dog squads are also being utilised for the search operations. Meanwhile, the authorities are also on the lookout on a 40 km stretch along Chaliyar river for more bodies. With Arun Vincent in Wayanad, Raj Mohan, Akashvani News, Kochi

**BIDEN KERALA CONDOLENCES :** US President Joe Biden has expressed his deepest condolences on the deadly landslides in Wayanad, Kerala. In a statement released yesterday, Mr Biden extended his and his wife's deepest condolences to all those affected by the deadly landslides. He said, their prayers are with the victims of this tragic event, and they mourn with the families who have lost their loved ones.

**TN-ACCIDENT :** Three pilgrims were killed in an accident at the Sattur-Kovilpatti National Highway early this morning. Fifty pilgrims from Sankarankovil were on a pilgrimage to Irukkankudi temple by road at the National Highway when a lorry from Tirunelveli to Madurai ran berserk and hit them. Three pilgrims were killed on the spot and the lorry driver was arrested. Further inquiry is being conducted by the police.

**NIGERIA-EXPLOSION :** In Nigeria, at least 16 people were killed and 20 others were injured after a deadly explosion at a local night market in the northeastern state of Borno on late Wednesday. Police officials in Borno said, the deadly explosion took place following the detonation of an improvised explosive device, allegedly by the Boko Haram terror group, at a marketplace in Kawuri, a town in the Kondauga local government area of the state. The police said a team of security personnel was immediately deployed to the scene to cordon off the area from further explosions while restoring normalcy. The police have imposed a 24-hour curfew across the state. It said, the curfew was a measure to prevent further loss of lives and property and to allow security agencies to maintain control and ensure public safety and that the residents were expected to stay indoors and avoid any unnecessary movements during the curfew period.

**REV. KEDARNATH YATRA SUSPENDED :** In Uttarakhand, the Kedarnath Yatra has been temporarily halted due to landslides on the trekking path. Meanwhile, a coordinated effort by SDRF, NDRF, DDRF, Police and District Administration has successfully evacuated over 2000 people stranded along the Yatra route. Approximately 425 people from Bhimbali, Rambada and Lincholi were airlifted, while 1,100 others between Sonprayag and Bhimbali were safely rerouted yesterday. Chief Minister Puskar Singh Dhami conducted an aerial inspection of the affected area. He also held a ground inspection and took an overview of the various arrangements at the rescue camps. Heavy rains on Wednesday night caused heavy damage to roads, footbridges, power and water lines, and agricultural land in the state.

**PM-UTTARAKHAND-DISASTER :** Prime Minister Narendra Modi is closely monitoring the situation arising from heavy rains and the ensuing disaster. The Prime Minister's Office has been informed of the entire situation. The Air Force has deployed Chinook and MI-17 helicopters for rescue operations, and three ATF tankers have been sent. The Prime Minister’s Office has assured full support following

**US ISRAEL TALKS :** US President Joe Biden discussed new American military deployments to counter Iranian threats of direct attack against Israel during a call with Israeli Prime Minister

Benjamin Netanyahu last night. The White House said in a statement after the call that President Biden reaffirmed his commitment to Israel's security against all threats from Iran, including its proxy terrorist groups Hamas, Hezbollah, and the Houthis. Together with this commitment to Israel's defence, the US President also stressed the importance of ongoing efforts to de-escalate broader tensions in the region. US Vice President Kamala Harris also joined the call. Meanwhile, the Israeli army has geared up for any Iranian assault against Israel after the assassination of Hamas political leader Ismail Haniyeh in Tehran on Wednesday. Sources in the Israeli Defence Minister's office said after Iranian supreme leader Ali Khamenei's remarks about a retaliatory attack on Israel to avenge the killing of Haniyeh, the Israel Defense Forces has prepared itself for any eventuality.

**SWAPNIL KUSALE-PROMOTION :** Indian shooter Swapnil Kusale, who bagged a bronze medal in the Paris Olympics, has been given a promotion by the Central Railway on account of his outstanding achievement. The General Manager approved the first out-of-turn promotion to Swapnil Kusale yesterday, who currently works in Group C. After the promotion, he will be working on a Group B Gazetted cadre. Currently Swapnil Kusale is working as a Ticket Checker in Pune division of the Central Railway.

**CRICKET :** In Cricket, first One Day International of the three-match series between India and Sri Lanka will be played in Colombo today. The match will begin at 02:30 PM at R. Premadasa Stadium. Star Indian batters Rohit Sharma and Virat Kohli will be seen again in the action in blue jersey. Rohit Sharma led squad will aim for another cleansweep, as the young team India defeated the hosts 3-nil in the recently held T20 series.

**BIHAR CBI CHARGESHEET :** The CBI has filed its first chargesheet against 13 accused in NEET-UG entrance examination paper leak case in Bihar. The agency said, it has filed cases against mastermind of the paper leak scam Manish Prakash, Sikander Yadvendu and 11 others under sections 120-B, 201, 409, 380, 411, 420 and 109 of the IPC. In the NEET-UG paper leak case the Economic Offence Unit (EOU) of Bihar police had busted an organized inter-state gang.